# ఇట్లు
# నీ స్వప్నిక



**నల్లా సాయి రెడ్డి**

# ఇప్పటి వరకు మీ ముందుకు...

1. అణువణువు సాయిమయం
2. సాయి నాథ సందేశామృతం
3. నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్
4. అప్రస్తుతం
5. వెన్నెల్లో ప్రేమసౌధం
6. మ్యాజిక్ ఫోటోషాప్
7. నవకవితకు ఆరంభం
8. రక్షాబంధం
9. నాలో ఏం జరుగుతుంది..?
10. నెట్టింట్లో మాయాజాలం
11. ఇట్లు నీ స్వప్నిక...

©Copy rights are reserved to Writer.

# ఒక్కమాట...

నన్ను ఇంత వరకు ఆదరించి, ప్రోత్సహిస్తున్న ప్రతీ పాఠకునికి నమస్కారాలు...నన్ను అన్ని విధాలుగా వెంట ఉండి నడిపించిన నా కుటుంబానికి మరియు నా వల్ల కలిగేటు వంటి బాధలను పంటి బిగువున బిగబట్టి నన్ను భరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నమస్కరించుకుంటాను.

బంధాల విలువలూ...మనసుల మధ్య అల్లుకొని కష్టాల సముద్రం నుండి బయటకు రావడానికి కావాల్సిన ఆధారాన్ని చిన్నదారం అందించినా సరే పైకి రాగల బంధాలనూ..ఆశలనూ కల్పిస్తాయి. వేదకాలం నుండి చెప్పబడిన నవరసాల్లో ఆరితేరిన భారతీయుల సంస్కృతిలో స్త్రీ పురుషులు అర్ధనారీశ్వరులై జీవన యాత్రలో పరిపూర్ణులవుతారు.

" కన్యా వరయతే రూపం మాతావిత్తం పితా శ్రుతమ్ ।
బాంధవా : కులమిచ్ఛంతి మృష్టాన్న మితరే జనా : ॥ "

కన్య పెళ్లిచూపుల్లో తనకు కాబోయే వరుడి దేహసౌష్టవం, శరీర సౌందర్యాన్ని చూస్తుందట. పెళ్లి కుమార్తె తల్లి కాబోయే అల్లుడి ఆర్థిక స్థితులను గమనిస్తుందట.పెళ్లి కూతురి తండ్రి మాత్రం అందం కన్నా బాహ్యంగా కనిపించే శరీర సౌష్టవాల కన్నా అతని నడవడిక,పూర్వుల వంశం పుట్టు పూర్వోత్తరాల గురించి గమనిస్తారట.బంధువులు వరుడి కులమతాల గురించి చూడగా ఇక మిగిలిన వారు...పెళ్లి భోజనాల గురించి దృష్టి పెడతారనీ...ఈ శ్లోకార్థం. వేదకాలం లోనే ఇంతటి కుటుంబ వ్యవస్థ ప్లానింగ్ చెయ్యబడి కొనసాగుతుంది.

జీవిత భాగస్వాముల మధ్య ఏ చిన్న చిన్న ఒడుకు దొడుకులున్నా సర్దుకుపోయేందుకు వీలుగా సృష్టిలోనే ఆకర్షణలను కలబోసారేమో...ఇప్పటికి ముగ్ధరాలైన స్త్రీ పురుషులు తమ భావాలను స్వయంగా పంచుకోలేని అడ్డుతెరలు కట్టుకొని ఉన్నారంటే ఆశ్చర్యం లేదు..కానీ,ముగ్ధరాలైన ఒక విరహిత మనస్సుకు ప్రతిరూపంగా వ్రాసుకున్న లేఖలరూపం లోనారి భావాలను మీ ముందుంచే ప్రయత్నం చేశాను.ఎక్కడైనా నా ప్రయత్నంలో అనుకోని విధంగా తప్పు దొర్లి ఉంటే మీ గుండెల్లో దాచుకోండి.మీ సలహాలు,సూచనలనూ అందిస్తే..సరి దిద్దుకొనే యత్నం చేస్తాను.

మీ ఆదరణకు కృతజ్ఞతలు.


మీ

నల్లా సాయి రెడ్డి

రాంపురం - గ్రామం

గార్ల - మండలం

ఖమ్మం - జిల్లా

పిన్:507210

ఇ-మెయిల్: wait4urmsg.saireddy@gmail.com

# అంకితం

భారతీయ సంస్కృతిని కాపాడుకోవడానికి నిరంతరం కృషి చేస్తున్న 'అక్షర హాలికులకు'

తెలుగుదనాన్ని కాపాడు కోగ కావ్యాలు అల్లికతో...తమ జీవితాన్ని దారపోసిన 'జీవులకు'

సమాజంలో మార్పుకోసం మహాప్రస్తానం చేయు 'అభినవ శ్రీశ్రీలకు'

పద్మశ్రీలు కాని 'వాణి పుత్రులకూ','కోమలాంకితులకు'

పేరుపేరున రాసిచ్చి  అంకితమిస్తున్నా..

# ఎదురుచూపులేనా.. ప్రియా...!

నీ కన్నుల కలువరేకులకు చీకటిని కాటుకలా,

ఉదయ భానుడి రూపు తిలకమ్మైందేమో

సిగ్గు మొగ్గల పసిడి నీ సొగసుతాకి

నిలువెల్ల చుట్టి అల్లెనేమో..

వాలు జడన చిక్కి రేరాజు,మల్లెపువ్వు అయ్యే,

తెలుగుదనం నిండు నీ రూపాన్ని

మరువలేక నీ దరి చేరరానా...?

ప్రియా...

# ఎదురుచూపులేనా..ప్రియా...!

" సాయంత్రం వేళ పడమటి పడకింటిని చేరే సూర్యుడు ఎరుపు నా బుగ్గలను మరింత ఎరుపెక్కిస్తున్నాడు.పక్షులన్నీ గూడు చేరుతున్నా నా వాడేంటీ ఇంకా రాడు....నాలోని శక్తి నన్ను మధనతాపంలో విడచి...నువ్వు మాత్రం సంధ్య సరసన చేరడానికి తహతహలాడుతూ ఉన్నావా..?నా జతగాడు రాకుండానే నన్ను వదిలేసి వెళ్లిపోతావా..? నీకిది న్యాయమేనా.... ఉదయమేమో నా మోహపు పొంగు తగ్గకుండానే తూర్పున వచ్చేస్తావు..నన్ను నా వాడి బిగి కౌగిలి బంధం నుండి వేరుచేస్తావు..ఇప్పుడేమో ఏమీ తెలియనట్టు...వెళ్లిపోతున్నాడు"

మను చరిత్రలో వరూధిని ప్రవరనాయకుడి కోసం కూడా హిమాలయాన ఈ విధంగా వేచి ఉండదేమో...కానీ,నా అణువణువున నిండిన శరీరసోయగంతో ప్రతి రాత్రి నీ సరసన చేరిన జాడలు నన్ను మత్తెక్కిస్తుంటే...విరహపు వేడిన తట్టుకొను శక్తి ఈ దేహానికి లేదు..

నా కురుల నుండి జారిన జలపాతాల్లాంటి నీటి ధారలు వేడెక్కుతున్నాయి.సిగ్గుల చెక్కిళ్లను నీ కన్నా ముందే ముద్దాడేయాలనీ ఆరాటపడుతున్నాయేమో..నా కురుల చీకట్లలో నుండి వీలైనంత త్వరగా కిందకి జారి పెదవి అంచు నుండి దిగనంటున్నాయి.ప్రియా...

వీటిల్లో ఉన్న తొందరైనా నీకు కలగలేదా..?నువ్వొచ్చావనే శబ్దం కోసం,నువ్వు చెప్పే శృంగార కావ్యం కోసం..నా చెవులు ప్రతీ క్షణం ఆరాటపడితే..నేను ప్రతి సారి ఇచ్చే జవాబుకి అవి నన్ను చూసి విసుక్కున్నా,రాత్రికి మాత్రం నీ పెదవులతో తాకాలనీ...దారికొచ్చే తీరుతాయి.

హిమాలయా శిఖరాలను తలదన్నేటు వంటి శిఖరం..నా ఎదపై నీ మృధువైన స్పర్శ కోసం కోరికలతో బరువెక్కిన నా పయోధరములు..ఎత్తు తగ్గనంటున్నాయి.నువ్వు ఇలాగే కవ్విస్తూనే ఉంటావా..?నీ పట్టు తెలసిన నడుము మధనతాపంతో పడిన నీటిని పడినట్లే కిందికి చేరనివ్వకుండా ఆవిరిచేసేస్తుంటే..దోబూచులాడే ఆ తేనెపట్టును చేరేందుకు నీళ్లు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి.పసిడిముద్దలాంటి ఈ శరీరంలో నీ పంటి గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి..నీవు చేసిన ఈ తీయని బాధకూడా వద్దనను.నా పెదవి అంచున కనిపించే ఆ తీయని గుర్తు ఎవరు అడిగినా కారణం నువ్వని చెప్పగలనా..?నా పెదవుల తేనెలను త్రాగే తుమ్మెదకుట్టినా...సౌఖ్యమే.

మన్మధఛాపం లాంటి నా కను కొనల్లో అక్కడక్కడా ఎఱ్రని ఛారలు నీ మధనయజ్ఞం లో ధహించుకుపోయిన రాత్రి నిద్రలేని గురుతులు..ఎక్కుపెట్టిన పూలభాణానికి ఎదురు చెప్పగలనా...నీ చిలిపి చేష్టలు తలుచుకుంటే...నా యదలో పులకింత..శరీరంలో విరహాగ్నికి ఆధ్యం పోస్తావు.నా తాపం తీర్చడానికి ఏ జలపాతాలు చాలవేమో...ఎంతకనీ ఈ నీళ్లను ఆశ్రయించనూ..?వంట చేసే సమయం ముంచకొచ్చింది.

నా తలపై అలంకరించిన నా పాపటిబిళ్ల నీ ముద్దుకోసం తహతహలాడుతుంది నా లాగా...కానీ ఏం చేయను నువ్వొచ్చే దాకా తల ఎక్కి కూర్చున్నా..సమగమంలో పక్కన పెడతావే అనీ నా పై చాలా కోపం చేస్తూ వీలైనప్పుడల్లా జుట్టులాగి కసి తీర్చుకుంటుంది. ముందున్న అద్దం నా దేహం వంక ఆబగా చూస్తుంది.తనలో నా రూపం చూసుకోగలదేమో కానీ..నీలా,,నా నడుముచుట్టూ చేయి వేసి పట్టుకోలేదు కదూ..?శరీరపు ఒంపుసొంపులను తనివితీర చూడగలదే కానీ...కదలకుండా దాన్ని కట్టిపడేసావట కదా..?సంపెంగపువ్వులాంటి నా ముక్కు చివరన ఉన్న ముక్కెర గర్వం ఎక్కి ఉంది.దాని అందాన్ని చూసి గర్వంతోనే మైమరచిపోయి రతికేళి వేళ ముద్దులాటను చూసిన చిరు చెమటల ముత్యాన్ని మెరుపుతో అలంకరించుకున్నాననీ తెగవిఱ్రవీగుతుంది..

నీ బలమైన బాహుబంధాల్లో నలిగే ఈ సన్నని నడుములోని నునుపు నీ స్పర్శతో పులకించి పోవాలనీ నీ శరీరాన్ని అంతే పట్టుతో ఏకబిగిన చుట్టేయాలనీ చూస్తున్నాయి. భుజాలపై ఉన్న నీ కసికి వీరచిహ్నంలాంటి గుర్తు చెరగాలనీ లేదు..మహారాజు జయించిన రాజ్యంలో కోట బురుజులైనా...రాజమందిరమైన,విలువైన సంపద దాచిన ధనాగారం అయినా సొంతమైనట్లే కదా..రాజ్యమూ నీదే..శాసనము నీదే..గాజులు తమ జన్మకు తానే తిట్టుకున్నాయి..తప్పు దిద్దుకోవాలనీ తపస్సు చేస్తున్నట్లున్నాయి...దైవమా.! ఏ క్షణం సవ్వడి చేసిన విసుక్కో ని వారు ఏకమౌనప్పుడు మాత్రం మమ్ముల్ని దూరం పెడతారెందుకు.. నువ్వు వరమిస్తే ...

రాత్రి వేళ సవ్వడి చేయకుండా..గట్టితనం లేకుండా..ఉండేలా..సరిగ్గా పగలెన్ని గొడవ చేసిన రాత్రి వెన్నలయ్యే నెరజాణతనం ఇవ్వమనీ కోరుకుంటున్నాయి కాబోలు.

వేళ్లకున్న మృధుత్వానికి తెలుసు నీ కరువైన దేహానికి కిందుగా వాటికన్నా సుకుమార మైన మనస్సు ఉందనీ..అందుకే..పదునైన గోళ్ల కింద వేలి కొనలు మృధుత్వాన్ని దాచి ఉంచాయి..శృంగార యుద్ధం మొదలయ్యాక నీ చేతిలో ఓడినా..నిన్ను గెలిపించేందుకు మేమున్నామనీ...విజయ యాత్రను చేసుకుంటున్నాయి.తనలో తేనెలు దాచుకున్న పువ్వుకు తెలుసు గడుసు తుమ్మెద తనలోని తేనెలను జుఱ్రేయడానికి వచ్చేస్తుందనీ.. కానీ ఏమి

ఎరగనట్టు ముగ్ధగా ముందుండి పువ్వుగా విరియాలనీ...ఆ నిధిని నీకు అర్పించాలనీ... ఒకటయ్యే క్షణం దాకా ఎదురుచూస్తూనే ఉంటుంది.నల్లని కురులతో అల్లిన నా జడలో విరసిన మల్లెలకు,నీ స్వప్నసామ్రాజ్యానికి రాణినైన నాకు..నీ గుట్టంతా తెలుసు..అందుకనీ.. ఆలస్యం చేసి నన్ను తాపాన్ని అనుభవించమనీ,మల్లెలనెమో నలిపేస్తావా..?వీటిని తలదన్నే సువాసనలు వెదజల్లాలనీ అత్తరు నా శరీరానికి దగ్గరయింది.మధనుడి తాపంలో వేడెక్కిన ఈ దేహంలో క్షీరసాగర మధనం చేసేప్పుడు అమృతంలా ఉదయించిన నీ చిరుచెమటలు నన్ను మరింత మత్తెక్కించవా..?మళ్లీ ఆ సుగంధలేపనాలు ఎందుకు...

దేహాన్ని తనివి తీరా కౌగిలించుకున్న ఎర్రచీరకేం తెలుసు...ఈ సౌఖ్యం ఎంత వరకనేది ..?కట్టిన చీరలు చూసిన సంగతులు తెలసి కన్నీళ్లు పెడతాయి..తమ కులుకులు నువ్వు నా దగ్గరకు చేరేంత వరకే వాటి ఆటలు సాగుతాయనీ తెలసి..కానీ ఇది కొత్త కదా..దీనికింకా తెలియని గర్వంతో పెటపెటలాడుతుంది.సొగసుల సౌఖ్యాలను నువ్వొచ్చేంత వరకు కట్టేసి ఉంచుతుందనే నా ప్రేమ తప్పితే ఈ చీరపై నాకేమి మనసవ్వదు...ఇంత అలంకరించినా సమయం ఇంకా కాదేమి..?నన్ను చేర నా వాడు ఇకనైనా రాడా..పనులు ముగించుకొని..

నా విరహం భానుడు అర్ధం చేసుకున్నట్టున్నాడు..నా విరహతాపాన్ని చూసిన సూర్యుడికి తన సంధ్య గుర్తొచ్చినట్టు త్వరత్వరగా శ్వేతాశ్వాలను అదలిస్తూ ఆకాశపుసౌధానికి చేరుకుంటున్నాడు..నా ఎదురు చూపులు నా ప్రియుడికి అర్థం కాదేమి..? తెలసిన నా కౌగిట చేర్చుకోకుండా ఉంటాడా..?నా వలపు ద్వారాలు తెరచినట్లు...వీధి ద్వారబంధం దగ్గర ఏ అలికిడి అయినా నావాడే నేమో అని ఎదురుచూస్తున్నా...కానీ,నా ఎదురు చూపుల ను ఫలించాలంటే చాలా సమయం ఆగాల్సిందే..కానీ నా వంటపనులు సాగనివ్వక..నీ తల పులే నన్ను పట్టిలాగుతున్నాయి.

నా జడలో తురిమిన మల్లెలు గాలికి మత్తును మోసుకొస్తున్నట్లు...నాలో విరహాపు సెగకి కాగిపోతున్నట్టు,నా కన్నా ఎదురుచూస్తున్నట్టు,వేడి నిట్టూర్పుల సెగలు తాకిన మల్లెలు రంగుమారిపోతున్నాయి.రాత్రి ఛాయలు ఆకాశంలో మబ్బులను వలపుతీరా నా కౌగిలించుకున్నట్లు..చీకట్ల దుప్పట్లలో కరిగిపోతుంటే..మన మధన కేళీ విలలాసాలే మరపు రానివిగా కదలాడుతున్నాయి.నా కళ్లు నువ్వొచ్చే క్షణం కోసం ఎదురుచూస్తున్నాయి.నిలబడీ నిలబడీ కాళ్లయితే లాగుతున్నా నీ రాక ఇంకా లేదాయే ప్రియా మరి ఎప్పుడు నన్ను కనికరింతువో అని చేసే పలవరింతల్లో నా సన్నని నడుముకు చేతిని ఆనించి,మరొక్క చేతిని తలుపుపైన ఉంచి ద్వారబంధానికి తోరణంలా మారితినేమో..క్షణం ఒక యుగంలా గడుస్తున్న ఈ క్షణం నువ్వు ఎక్కడ ఉన్నావో...నా విరహ బాధ మరింతగా పెంచాలనీ

కాబోలు పండు వెన్నెల కాస్తుంది.నక్షత్రాలు ఆకాశమనే నందగోకులంలో స్వేచ్ఛగా విహరించే గోపికల్లా ఆకాశమనే పడకింట విరహాన్ని ఒలికిస్తుంటే ఆ మధనగోపాలుడు గోపికలను చేరకుండా ఏ అడ్డంకి ఆపగలదూ..?

వీధిలో వెళ్లే పరపురుషులు నా ఎదురుచూపులను చూసే అవకాశంతో ఈ అలంకారాలతో ఇక్కడ నేను లేకపోయినా...ద్వారానికి మాత్రం నా కనులను ఉంచి పడకింట్లోకి వెళ్లి కూర్చున్నా...కిటికీలను తెరచి ఉంచా నువ్వేక్షణం నా దగ్గర చేరి బిగికౌగిలిలో బంధిస్తావో అని ఎదురుచూస్తూన్నంతలో వెన్నెల చిక్కబడ మంచుమల్లెలు దారంతా పరచినట్లు ఉంది. నా కన్నుల చివరున్న కాటుకను కన్నీళ్లు తనలో కలుపుకొని జారుతున్నాయి..నా విరహతాపాన్ని ఇక ఆపలేను..ఇక నీ రాకకోసం ఎదురుచూస్తూ రాత్రి కరిగిపోతున్నా ఇంకా దరిచేరవేం ప్రియా...



ఇట్లు

నీ స్వప్నిక

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Itlu+Nee+Swapnika**

* * *